ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. : 30.08.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర శాసనసభ, శాసన మండలి సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. జుబ్లీ హిల్స్ సిట్టింగు సభ్యులు మాగంటి గోపినాథ్ మరణం పట్ల సంతాప తీర్మానం అనంతరం సభ రేపటికి వాయిదా పడింది.
2. రాష్ట్రంలో యూరియా కొరత తీర్చి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఎదుట గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు ధర్నా నిర్వహించారు.
3. రాష్ట్ర వ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

-------------------------

**The Telangana Assembly**

రాష్ట్ర శాసనసభ, శాసన మండలి సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. శాసన సభ మొదటి రోజు, జుబ్లీ హిల్స్ సిట్టింగు సభ్యులు మాగంటి గోపినాథ్ మరణం పట్ల సంతాప తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని అన్నిపక్షాలూ సమర్థించాయి. మాగంటి గోపీనాథ్ కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తూ, సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు. 1963 లో హైదరాబాద్ లో జన్మించిన మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో ఈ ఏడాది జూన్ లో మరణించారు. సంతాప తీర్మానం అనంతరం శాసనసభ రేపటికి వాయిదా పడింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గోపీనాధ్ మరణం రాష్ట్ర రాజకీయాలకూ, ఆయన నియోపజకవర్గ ప్రజలకూ తీరని లోటని అన్నారు. తెలుగుదేశం పార్టీతో రాజకీయ ప్రవేశం చేసిన మాగంటి, ఏడేళ్ళు తెలుగు యువత అధ్యక్షులుగా, NT రామారావుకు నమ్మిన కార్యకర్తగా ఎనలేని సేవలందించారని అన్నారు. మాగంటి అకాల మరణం తీరని లోటనీ ముఖ్యమంత్రి అన్నారు.

**(Soundbyte-CM)**

శాసనసభ వ్యవహారాల మంత్రి D శ్రీధరబాబు మాట్లాడుతూ, మాగంటి గోపీనాధ్ ప్రజల మనసుల్లో నిలిచిపోయే మానవతావాది అని చెప్తూ.. ఆయన కుటుంబంతో తన అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

BRS సభ్యులు K తారక రామారావు మాట్లాడుతూ, జీవించినంత కాలం మాగంటి మాస్ లీడర్ గా పని చేశారని కొనియాడారు. సంపన్నుల నియోయజకవర్గం అనుకునే జూబ్లీహిల్స్ లోని అనేక బస్తీలను మాగంటి ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. మూడు సార్లు ఒకే నియోజక వర్గం నుంచి విజయం సాధించి, పార్టీకి నమ్మకంగా పనిచేశారని చెప్పారు.

**(Soundbyte-KTR)**

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, BRS సభ్యులు తలసాని శ్రీనివాస యాదవ్, ప్రశాంత్ రెడ్డి, ఎంఐఎం సభ్యులు మహమ్మద్ బిన్ బిలాల తో పాటు BJP, సిపిఐ సభ్యులు శాసన సభలో సంతాప తీర్మానంపై మాట్లాడారు.

**MSL**

---------------------

**BRS MLAs**

రాష్ట్రంలో యూరియా కొరత తీర్చడంలో ప్రభుత్వం విఫలమయ్యిదంటూ బీఆర్ఎస్ శాసనసభ్యులు శాసన సభ ఎదుట గన్‌పార్కు వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. శాసనసభకు వెళ్లే ముందు అమరవీరుల స్థూపం వద్ద ఖాళీ యూరియా బస్తాలతో నిరసన వ్యక్తం చేశారు. యూరియా కొరత తీర్చాలని, రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ శాసనసభ్యులు డిమాండ్ చేశారు.

అసెంబ్లీ సమావేశం అనంతరం యూరియా సమస్యను పరిష్కరించాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాష్ట్ర సచివాలయం ఎదుట మరోసారి ధర్నా నిర్వహించారు. ఈ

ధర్నాలో మాజీ మంత్రులు కె. తారక రామారావు. హరీష్ రావు పాల్గొన్నారు. ఆందోళన విరమించకపోవడంతో బీఆర్ఎస్ నాయకులకు పోలీసులు అదుపులోకి తీస్కున్నారు.

**SDP/MSL**

------------------------

**వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్**

రాష్ట్రంలో ఉన్న ఏకైక బత్తాయి మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి చెప్పారు. రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు నల్గొండ జిల్లాలో బత్తాయి సాగు, మార్కెటింగ్, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేయడానికి నిన్న పలు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం నల్గొండలో ఉన్న బత్తాయి మార్కెట్ ను సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ నిర్వహణ సరిగా లేదని, దళారుల ఆధిపత్యం నుంచి విడిపించాలని రైతులు కోరగా... నేరుగా హైదరాబాద్ నుండి కొనుగోలుదారులు నల్గొండకు వచ్చి బత్తాయిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని కోదండ రెడ్డి హామీ ఇచ్చారు.

**పీటీసీ, నల్లగొండ**

-------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 125వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ **YouTube** ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

--------------------

**స్థానిక సంస్థలు- నిర్మల్**

నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు పకడ్బందీగా ప్రణాళికలను రూపొందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరందు నిన్న సాయంత్రం జిల్లాల అదనపు కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న తర్వాత... ఫైజాన్ మాట్లాడూతూ... ఎన్నికల నిర్వహణకు సంబంధించి సామాగ్రిని సమకూర్చుకోవాలని సూచించారు.

**పీటీసీ, నిర్మల్**

-------------------

**సంగారెడ్డి పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య కోరారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

**పీటీసీ, సంగారెడ్డి**

--------------------

**వర్షాలు & వాతావరణం**

కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వర్షపాతం నుంచి కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఈ జిల్లాల్లో ఈరోజు కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

కాగా భద్రాచలం వద్ద ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 47 అడుగులకు చేరుకుంది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరో అడుగు పెరిగితే అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు.

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం బ్రిడ్జి వద్ద నిన్న ప్రమాదవశాత్తు మూసీ నదిలో పడి వరదల్లో చిక్కుకున్న యువకుడిని ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సురక్షితంగా ఈ రోజు బయటకు తీశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు వద్ద ఈనెల 27న వాగు దాటుతూ, గల్లంతయిన నాగయ్య కోసం ప్రత్యేక బృందం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

మరోవైపు వర్షాల కారణంగా జేఎన్టీయూ హైదరాబాద్ పరిధిలో ఇవాళ జరగాల్సిన పరీక్షలు వాయిదా వేస్తున్నట్టు విశ్వవిద్యాలయం ప్రకటించింది. కొత్త తేదీలు త్వరలోనే వెల్లడిస్తామని చెప్పింది.

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల ఈ రోజు, రేపు ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

**పీటీసీ, భువనగిరి, కొత్తగూడెం, సిరిసిల్ల, డెస్క్**

------------------------

**Reservoirs**

కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా జలాశయాల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. గద్వాల జిల్లాలోని సుంకేసుల జలాశయానికి ఎగువ నుంచి 18 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో నాలుగు గేట్లు ఎత్తి, 15 వేల 400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు శ్రీరాంసాగర్ జలాశయానికి 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. దీంతో 39 గేట్లను ఎత్తి 6 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గాను 1084 అడుగులకు చేరుకుంది.

నాగార్జునసాగర్ జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతూ ఉండడంతో 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 587 అడుగులుగా ఉంది. ఎగవ నుంచి దాదాపు రెండున్నర లక్షల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**పీటీసీ, నల్గొండ, నిజామాబాద్, జోగులాంబ గద్వాల**

-----------------------

**వందే భారత్**

నాగపూర్- సికింద్రాబాద్ మధ్య నడుస్తున్న వందే భారత్ రైలు త్వరలో ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ తో పాటు, మంచిర్యాలలో ఆగనున్నట్లు రైల్వే బోర్డు డైరెక్టర్ సంజయ్ ఆర్. నీలం ఒక ప్రకటనలో తెలిపారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు గతంలో పలుమార్లు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆకాశవాణి ప్రతినిధి మహేశ్ తో మాట్లాడుతూ.....

**(BYTE- HARISH BABU)**

**పీటీసీ, ఆసీఫాబాద్**

----------------------